రాగం : దర్బారీ కానడ (హిం)
తాళం : ఆది (క), కహరువా (హిం)

రచన : డా॥ ఆచార్య తిరుమల
సంగీతం : చిత్తరంజన్
గానం : శ్రీమతి విజయలక్ష్మీశర్మ

# 22. పూవులే పిలిచే వేళ

ప॥ పూవులే పిలిచే వేళ పులకింతలే కాదా

వినిపించె మురళీగానం వేగ రావేలనోయి ॥పూవులే॥

చ॥1 కలలే కథలై కమ్మని సుధలై

కదల సాగే మదిలోన

ఏఏ తారలు నిలువరించెనో

నిను వరించి నెరజాణ ॥పూవులే॥

చ॥2 అందమైన బృందావనిలో

అందుకొంటి నీ సొగసు

దాచుకొందునని దోచుకొంటివి

దారి కాచి నా మనసు ॥పూవులే॥